## పెట్టుబడిదారులదే పెత్తనం






వార్త మెయిన్‌లో...



# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 16 , 2024 | పేజీలు : 04


# మార్కెట్ పదవులపై ఆశలు..నేతల చుట్టూ ప్రదర్శనలు..

### శ్రీహరి రావు వర్సెస్ మాజీ మంత్రి అల్లోల
### కాంగ్రెస్లో వర్గ విభేదాలు పట్టు ఎవరిదో...!!

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీల పాలకవర్గాలను రద్దు చేసి కొత్తగా నియమించేందుకు కసరత్తు ప్రారంభించిందని..అసలు పెట్టుకున్న నాయకులు కార్యకర్తలు నేతల చుట్టూ పరుగులు పెడుతున్నారు.లోక్సభ ఎన్నికల తర్వాత నాంటేడ్ పదవుల జాతర మొదలవుతుందని,తమకు పదవి కావాలంటూ స్థానిక ఇన్చార్జిల చుట్టూ,కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.ఇప్పటికే జిల్లాలోని నిర్మల్,బైంసా,కుభీరు,సారంగాపూర్,ఖానాపూర్ మార్కెట్ కమిటీ రిజర్వేషన్లు ఖరారైనట్లు ప్రచారము నేపథ్యంలో చైర్మన్ పదవి దక్కించుకునేందుకు అధికార పార్టీ నేతల పైరవీలు చేస్తున్నారు.కానీ నిర్మల్,బైంసా బిజెపి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉండడం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇన్చార్జిలే చూసుకోవడంతో బిజెపిలో కూడా అసంతృప్తి కొనసాగుతుంది.తమ ఎమ్మెల్యే గెలిస్తే నామిటేటత్ పదవులు వస్తాయని ఆశించిన నాయకులకు బంగపాటు పడింది.కాంగ్రెసులో టీఆర్ఎస్ పార్టీ నుండి ఇటు బిజెపి పార్టీని చేరికలు చేరడం పార్టీ నేతలతో సమన్వయం చేసుకుని ఏకాభిప్రాయంతో ప్రతిపాదనలు పంపించాలని గతంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఇప్పటికే స్థానిక పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలకు సూచించడంతోఅశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి,తమ పార్టీ నేతలకు పదవులు కట్టబెట్టాలన్న ఉద్దేశంతో కొన్ని మార్కెట్ కమిటీలకు పదవీకాలం ఉన్నా రద్దు చేశారు.నిర్మల్ పట్టణంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పట్టించుకోకుండా ఎన్నికల ముందు చేరిన వారికి అవకాశం ఇస్తున్నారనే విమర్శలు రావడం,మరి నామ చేతి పదవులు ఎవరికి దత్తాయ చూడాల్సిన అవసరం,పార్టీకి సేవలు అందించే వారిని గుర్తించి వారి పేర్లు ప్రతిపాదించాలని స్పష్టం చేయడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆశలు పెట్టుకున్నారు.చైర్మన్ పదవితోపాటు పాలకవర్గ సభ్యుల పేర్లు ప్రతిపాదించి ప్రభుత్వానికి పంపిస్తే ఆమోదంలభించనుంది.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గంలో ఉన్న మార్కెట్ కమిటీ పాలకవర్గాల ఏర్పాటుకు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రతిపాదించాల్సి ఉండగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట నియోజకవర్గ ఇన్చార్జిలు ప్రతిపాదించాలని ప్రభుత్వం కోరింది. ఈ మేరకు చైర్మన్ పదవిని ఆశించే నేతలు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలతో,జిల్లా ఇన్చార్జి



మంత్రిని కలిసి దరఖాస్తూలు సమర్పిస్తున్నారు.చైర్మన్ పదవి ఇవ్వకపోయినా డైరెక్టర్లుగా నియమించాలని విన్నవిస్తున్నారు.రాజకీయ కేంద్రమైన నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం ఎక్కువ మంది పోటీలో ఉన్నారు.చైర్మన్ పదవి దక్కించుకునేందుకు ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు.ఎంబడి.రాజేశ్వర్,సోమ భీంరెడ్డి,అట్ల రవీందర్ రెడ్డి,కుంట వేణుగోపాల్,శ్రీనివాస్ రెడ్డి,ఒడ్నం రాజేశ్వర్,రమణారెడ్డి,అజహర్,నర్సారెడ్డి,రాంరెడ్డి,తదితర నేతలు ఆశిస్తున్నారు.

పార్టీ కోసం కష్టపడ్డ వీరంతా బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానం దక్కించుకునేందుకు ఇద్దరు సీనియర్ నేతలు ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు.చైర్మన్ పదవి కోసం పార్టీ నియోజకవర్గ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పార్టీత నేతలకు పదవులు కట్టబెట్టాలన్న ఉద్దేశంతో కొన్ని మార్కెట్ కమిటీలకు పదవీకాలం ఉన్నా రద్దు చేశారు.ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ అనుచరుడిగా పేరున్న ఓం ప్రకాశ్లడ్డా,పార్టీ వీడకుండా పనిచేస్తున్న ఆనంద్ రావు పటేల్ పోటీ పడుతున్నారు.ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానం కోసం పోటి ఎక్కువగా ఉంది.సీనియర నేతగా ఉన్న తనకు చైర్మన్ పదవి ఇవ్వాలని కడెం మండలం కొత్త మద్దిపడగ గ్రామానికి చెందిన దుల్లె వెంకటేశ్ దరఖాస్తు చేసుకున్నారు.ఈయన తో పాటు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గ భవాని,ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శనిగారపు కమలాకర్, న్యాయవాది రాసమల్ల అశోక్,తర్లపాడు మాజీ సర్పంచి కట్ట శ్రీనివాస్,సీనియర్ నాయకులు మైస శ్రీనివాస్,రాజమల్లు,తదితరులు చైర్మన్ పదవి ఆశిస్తున్నారు.ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో పాటు ఇన్చార్జి మంత్రి సీతక్కను కలుస్తూ తమకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు.సారంగాపూర మార్కెట్ చైర్మన్ స్థానానికి బీసీ రిజర్వేషన్ ఉండటంతో అధికార పార్టీలోని ముగ్గురు సీనియర్ నేతలు పోటీ పడుతున్నారు.గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేసిన దశరథ్ రాజేశ్వర్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సింగం భోజాగౌడ్ తోపాటు నాయకులు బొల్లోజి నర్సయ్య,అబ్దుల్ ఆది,మరికొందరు ఆశావహులు ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు.కుభీరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ఇద్దరు సీనియర్ నేతలైన శంకర్ చంద్రే,వెన్నెల సతీస్ లు పోటీ పడుతున్నా.పార్టీ నియోజకవర్గ ఇన్చార్జితో పాటు కాంగ్రెస్ అగ్రనేతలను కలుస్తూ తమకు చైర్మన్ పదవి ఇవ్వాలని ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.

**మార్కెట్ పదవులపై శ్రీహరి రావు వర్సెస్ మంత్రి అల్లోల**

నిర్మల్ నియోజవర్గంలో శ్రీహరి రావు వర్గం,మాజీ మంత్రివర్గం నామిటేట్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు.ఇప్పటికైతే మంతి కాదని శ్రీహరి రావుతో చేరిన వారు పావులు కదుపుతుంటే,ముఖ్య మాజీ మంత్రి అల్లోలతో చేరిన వారు కూడా హైదరాబాదులోని మంతి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు మంత్రి సీతక్కను మర్యాదపూర్వం కలిసిన విన్నపించుకున్నట్లు తెలుస్తుంది.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో భార్గవిభేదాలు ఎక్కువ కావడం నాందేడ్ పదవులు పంపకాల్లో కూడా అదే స్థాయి పైరవీలు చేయడంతో ఎవరికి ఏ వర్గానికి ఎన్ని పదవులు వస్తాయని,ఆసకికరంగా నెలకొంది.

# విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలం బూరుగూడ మెయిన్ రోడ్డుపై గల కళావతి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి విత్తన, ఎరువుల గోదాం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే విత్తనాలను, ఎరువులను విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. విత్తనాలను, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాన్ని సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు లైసెన్సు వివరాలు, దుకాణం అనుమతి వివరాలు, స్టాకు నిలువ, ధరల పట్టికను షాపు ముందు బోర్డుపై ఉంచాలన్నారు. విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన తగిన రశీదును తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాల విక్రయాల వల్ల రైతులు నష్టపోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, ఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుండి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. అక్కడే విత్తనాలు కొనుగోలు చేసిన రైతును తెలుసుకోగా డీలర్లు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రషీదులో ఉన్న రైతుల చరవాణుల నెంబర్లకు ఫోన్ చేసి ఎవరెవరికి ఎంత ఎక్కువ ధరలకు విక్రయించారో, వారి వివరాలను వెంటనే తెలుసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, పోలీస్ టాస్క్ఫోర్స్ అధికారులు సమన్వయం చేసుకుని జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలు అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు మిలింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో అందుబాటులో లేని సిబ్బంది

**ప్రజాపక్షం/చందుర్తి :** చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సమయానికి అందుబాటులో ఉండడం లేదంటూ గతంలో నుండి చాలానే విమర్శలు వస్తున్న నేటికీ వారి తీరులో ఎలాంటి మార్పు కనబడడం లేదు.

వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎదురుచూపులే తప్ప, సరైన సమయంలో వైద్యం అందడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. శనివారం సాయంత్రం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన మల్యాల శివవ్వ అనే వృద్ధురాలిపై కుక్క దాడి చేయగా వైద్య సేవ నిమిత్తం చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చారు.

సిబ్బంది ఎవ్వరు లేకపోవడంతో చాలాసేపు నిరీక్షించారు. ఆసుపత్రి వైద్య అధికారికి ఫోన్ చేయగా సిబ్బందిని పంపిస్తానని తెలిపిన దాదాపు గంట వరకు ఎవ్వరు రాలేదని, దానితో ఆంబులెన్స్ సిబ్బంది వైద్య సేవలు అందించాలని బాధితురాలు ఆవేదన చెందింది. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకొని రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# 22,23 తేదీలలో ఉత్తర తెలంగాణ సామాజిక శిక్షణ తరగతులు




**ప్రజాపక్షం/కరీంనగర్ :** ఉత్తర తెలంగాణ స్థాయి విద్య, వైద్యం సామాజిక శిక్షణ తరగతులు కరీంనగర్‌లో నిర్వహిస్తున్నట్లు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ తెలిపారు. మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ దళితులు, బలహీన వర్గాల హక్కుల కోసం నిర్విరామంగా పోరాడుతున్న కెవిపిఎస్ ఉత్తర తెలంగాణ సామాజిక శిక్షణ తరగతులు జయప్రదానికి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, సంస్థలు సహకరించాలని కోరారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ కుల వివక్షత, అంటరానితనం, వెలివేతలు సమాజంలో కొనసాగుతున్నాయన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 15,17 లో కుల వివక్షత , అంటరానితనం నిషేధించినప్పటికీ నేటికీ కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర హక్కుల పరిరక్షణ చట్టం వచ్చినా దానిని అమలు చేయడంలో పాలకులు, అధికారులు విఫలం అవుతున్నారని పేర్కొన్నారు. నేటికీ పేదల పిల్లలు చెట్ల కింద చదువుతూ ధనవంతుల పిల్లలు ఏసి గదులలో చదువుతున్నారని వాపోయారు. ఈ దేశాన్ని పరిపాలించిన బిజెపి ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయడంలో విఫలమయ్యిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపార్ట్‌మెంట్లలో బ్యాక్‌లాగ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉంచుతున్నాయని, తక్షణమే వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 67 రాష్ట్ర ప్రభుత్వ రంగ ఉద్యోగాలలో మాదిరిగానే బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ఖాళీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో 27 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని కోరారు. దళిత, గిరిజన యువకులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పక్కాభవనాలు నిర్మించాలని, పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ సామాజిక శిక్షణ తరగతుల ద్వారా భవిష్యత్తులో సామాజిక హక్కుల సాధన కోసం జరిగే పోరాటాలు మరింత ముందుకు వెళ్లేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. కావున వీటి జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి సంపత్, జిల్లా సహాయ కార్యదర్శి గాజుల కనకరాజు, సాయి కుమార్, కండె రాజు, దాసరి కనకేష్ పాల్గొన్నారు.

## రైలు కింద పడి చేనేత కార్మికుడి మృతి



**ప్రజాపక్షం/కొత్తపల్లిః** రైలు కింద పడి చేనేత కార్మికుడు మృతి చెందిన సంఘటన కొత్తపల్లి శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపెల్లి మున్సిపల్ పట్టణానికి చెందిన బొల్లబత్తిని వెంకటేశం సిరిసిల్లలో చేనేత కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవితం కొనసాగిస్తున్నారు. గత ఆరు నెలలుగా పనిలేక ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన వెంకటేష్ శుక్రవారం రాత్రి కొత్తపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## మంత్రి పొన్నంపై ఆరోపిస్తే చట్టాన్ని ఆశ్రయిస్తా..

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తే చట్టాన్ని ఆశ్రయిస్తానని నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఏ మోసిన్ అన్నారు.



నగరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కౌశిక్ రెడ్డి కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని, పథకాలలో కమిషన్ తీసుకునే సంస్కృతి బిఆర్ఎస్ పార్టీదేనన్నారు. బిఆర్ఎస్ నాయకులు దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు పథకాలలో కమీషన్లు తీసుకున్నది వాస్తవం కాదా? ఈ విషయాన్ని నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా ఒప్పుకున్నారని గుర్తు చేశారు. బ్లాక్‌మెయిల్ చేసి పబ్బం గడుపుకునేది ఆయనేనని విమర్శించారు. నిరాధారమైన ఆరోపనలు చేసినందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో నగర మైనార్టీ అధ్యక్షుడు అహమ్మద్ అలీ, డిసిసి వైస్ ప్రెసిడెంట్ హాజీ భాయ్ తదితరులున్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం




**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్ :** లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా నియమితులైన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ ద్వారా రైతులకు మేలు జరిగేలా కృషి చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చూసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## పిఎం కిసాన్ యోజన రైతులకు ఓ వరం

**ప్రజాపక్షం/జమ్మికుంట :** రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ఓ వరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఈ నెల 18న ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం నేపధ్యంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో వర్చువల్‌గా జరిగే ప్రోగ్రాం ఏర్పాట్లను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న వారణాసిలో ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతున్న కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్చువల్‌గా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్, అనిల్, ప్రశాంతి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా కిసాన్ మోర్చా మాడుగుల సమ్మిరెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్‌రావు, పల్లపు రవి, దొంతల రాజ్‌కుమార్, పరిపెల్లి కొండాల్ రెడ్డి, కైలాసకోటి గణేష్, మోతె స్వామి, అప్పం మధు యాదవ్, ఇటుకల స్వరూప, భీమిలి కిషన్ రావు, మోడం రాజు, గిరవని విజేందర్, మేక సుధాకర్ రెడ్డి, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరూపారాణి, దేవులపల్లి నవీన్, బచ్చు శివకుమార్, రవీందర్, బద్రి, యాంసాని సమ్మయ్య, కొండపర్తి ప్రవీణ్, రాపర్తి ప్రవీణ్, కేశ స్వరూప, రాపర్తి అఖిల్ తదితరులున్నారు.

## బడి జీవితానికి భరోసానిస్తుంది..

**ప్రజాపక్షం/ఇచ్చోడ :** బడి జీవితానికి భరోసానిస్తుందని జిల్లా సహాయ కార్మికశాఖ అధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బడీడు పిల్లల్ని పనుల్లో పెట్టుకుని వారి చేత వెట్టిచాకిరి పనులు చేయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండల కేంద్రమైన ఇచ్చోడలో శనివారం కార్మిక శాఖ, మహిళ శిశు సంక్షేమశాఖ, బాల ల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బడి కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. 18 లోపు బడీడు పిల్లల్ని పనుల్లో పెట్టుకుంటే రూ. 2 లక్షల జరిమానా, ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మౌలి క వసతులను కల్పించి, మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చోడలో బడి బయట ఉన్న ఎనిమిది మంది బడీడు పిల్లల్ని గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్, వినోద్, రాజలింగం, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉమారాణి, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ రవికాంత్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## వీడియో జర్నలిస్టులకు అండగా నిలిచిన 'మైత్రి' యాజమాన్యం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** మైత్రి చానల్‌లో పనిచేస్తున్న కెమెరామెన్, సీనియర్ వీడియో జర్నలిస్టు వడ్లూరి నరేష్‌కు మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి అండగా నిలిచి ఆర్థిక సహాయం చేసి ఉదారతను చాటుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నరేస్‌కు చికిత్స నిమిత్తం రూ.1.76 లక్షలు కొత్త జయపాల్‌రెడ్డి, ఒక లక్షల కేంద్ర మంత్రి బండి సంజయ్ చెల్లించి నరేష్‌ను ఆదుకున్నారు. దుబాయ్ నుంచి కొత్త జయపాల్ రెడ్డి ఫోన్‌లో కుటుంబ సభ్యులతో మాట్లాడి నరేష్‌కు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానని మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్సకు అయిన బిల్లులో సింహభాగాన్ని చెల్లించి కుటుంబానికి తానున్నాని భరోసా కల్పించారు. ఈ నెల 1న విధులు ముగించుకుని కరీంనగర్ నుంచి బైక్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో తీగలగుట్టపల్లి వద్ద కెమెరామెన్ నరేష్ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలయ్యారు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు రెనే ఆసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న మైత్రి యాజమాన్యం ఆసుపత్రిలో నరేష్‌ను పరామర్శించి కుటుంబానికి ధైర్యాన్నిచ్చి తాము న్నామని భరోసా కల్పించింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రి బిల్లులు చెల్లించలేని పరిస్థితిలో నరేష్ కుటుంబం ఉంది. మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి తానున్నాని ముందుకొచ్చారు. ఆసుపత్రి బిల్లు చెల్లించేందుకు సిద్ధపడ్డారు. రెనే ఆసుపత్రిలో నరేష్ చికిత్సంకు మొత్తం నాలుగు లక్షల రూపాయల బిల్లు అయ్యింది. మరో వైపు కాంగ్రెస్ నేత రోహిత్‌రావు రూ.20 వేలు, టివి జ్జివో నేతలు రూ.10 వేలు, కెమెరామెన్లు, ఫోటో గ్రాఫర్లు రూ.25 వేలు జమ చేసి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేశారు. శనివారం నరేష్ డిశ్చార్జి అవుతున్న సంధర్భంలో మిగతా రూ.లక్ష 76 వేల 932 మొత్తాన్ని మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి చెల్లించారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకై శుక్రవారం జిల్లా మత్స్య శాఖ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంలో నామినేషన్ల ప్రక్రియ నిర్వహించారు. 11 మంది డైరెక్టర్లకు గాను 11 నామినేషన్లు రావడంతో 11 మంది డైరెక్టర్లను ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి చెరుకు మనోజ్ కుమార్ తెలిపారు. ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులకు, డైరెక్టర్లకు ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ నియామక పత్రాలను అందజేశారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా పిట్టల రవీందర్ ముదిరాజ్ (బద్దిపల్లి), ఉపాధ్యక్షులుగా పెసరు కుమార స్వామి ముదిరాజ్ (వెన్నంపల్లి), డైరెక్టర్లుగా మోటం వెంకటేష్ (వీణవంక), పప్పు సమ్మయ్య(అన్నారం), గుండ కుమార్ (గట్టుబూత్కూర్), గొడుకు సమ్మయ్య (చెల్పూర్), అరిగె ప్రభాకర్ (ముత్తారం), బోల్ల సుధాకర్ (జమ్మికుంట), జక్కుల బాబు (ముదిమాణిక్యం), బాషవేని శ్రీనివాస్ (వన్నారం), రేగుల రాజేందర్ (ఆచంపల్లి)లు ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఎన్నికైన పిట్టల రవీందర్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డైరెక్టర్లకు, మత్స్యకారులకు కృతజ్ఞతలు తెలుపుతూ మత్స్యకారుల అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డివో విజయ కిరణ్‌కర్, అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే పేదలకు పంపిణీ చేయాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని బికెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హత కలిగిన దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలందరికీ వెంటనే పంపిణీ చేయాల్సిన తక్షణ కర్తవ్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం మాటలకు మాత్రమే పరిమితం అయ్యిందని, కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఇండ్లు పంపిణీ చేయకుండా ఉండడంతో నిరుపయోగం మారి అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయన్నారు. పోకిరీల చేష్టలతో కిటికీలు, దర్వాజలు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంపిణీ చేసిన ఇండ్లకు రాజకీయ జోక్యంతో అర్హులు కాని వారికి అందాయని, నిర్మించిన ఇండ్లు కూడా కాంట్రాక్టర్ల లోపంతో నాణ్యత లేకుండా పోయి భారీ వర్షాలు కురిస్తే ఇంట్లో కూర్చోవడానికి వీలు లేకుండా ఊరుస్తున్నాయన్నారు. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. నూతనంగా ఏర్పడ్డ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గృహలక్ష్మి పేరుతో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించి గ్రామాల్లో ధరఖాస్తులు తీసుకున్నారని, ఇప్పటికీ వాటి పురోగతి లేదని ప్రజలు పెట్టుకున్న ధరఖాస్తులు పరిశీలించి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా రాష్ట్రంలోని ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ ప్రభుత్వ జిల్లాల కలెక్టర్ల బదిలీల్లో భాగంగా నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా అభిలాష అభినవ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆమెను నిర్మల్ కలెక్టర్‌గా బదిలీ చేశారు.ఇప్పటివరకు ఇక్కడ కలెక్టర్ గా పనిచేస్తున్న అశిష్ సంగ్వాన్ ను కామారెడ్డి కలెక్టర్ గా బదిలా చేశారు. కాగా నూతన కలెక్టర్‌గా నియమితులైన అబిలాష అభినవ్ 2018 బ్యాచ్ ఐఎఎస్ అధికారి, రెండు రోజులలో నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనుంది.

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కళాకారులు కొంద్ర వెంకన్న కళాబృందం వారు శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో బడిబాట, పరిసరాల పరిశుభ్రత పై తెలంగాణ సంస్కృతిక సారధి కళాబృందం అవగాహన కల్పించడం కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులు కొంద్ర వెంకన్న ఆటపాటల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు ఇల్లందుల మల్లేష్ గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, పద్మ, జనగామ రాజనర్సు, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక, శ్రీవల్లి పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలలో సీట్లను పెంచాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలో ఉన్న 18 కస్తూర్బా పాఠశాలలో సీట్లను పెంచాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్ మాట్లాడుతూ,విద్యార్థులకు సరిపడే సీట్లను పెంచాలని,చాలామంది విద్యార్థులు సీట్లు లేవని వెనుదిరిగి పోతున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు సీట్లు లేవనే సరికి బాధతో వెళ్లిపోతున్నారు.కావున విద్యార్థులకు సరిపడే సీట్లను పెంచాలని కస్తూర్బా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సీట్ల పెంపు పై జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి,తగు చర్యలు చేపట్టాలని కోరారు.

# మిషన్ భగీరథ సర్వే...

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండల కేంద్రంతో పాటు బిలోలి మన్మథ్ గ్రామాలలోని పంచాయతీ పరిధిలో జరిగిన మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులను ఎంపీడీవో సొలమన్ రాజ్ పంచాయతీ కార్యదర్శి వినయ్ సాయి పరిశీలించడం జరిగింది.ఎంపీడీవో సోలమన్ మాట్లాడుతూ భగీదథ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు సర్వేను చేపట్టినట్లు తెలియజేశారు.భగీరథ సర్వే ద్వారా సమగ్ర వివరాలను లబ్ధిదారుల నుంచి సేకరించాలని సర్వే టీం లకు తెలియజేశారు.

# చిన్నారిని చిదిమేసిన మానవ మృగం

## గంజాయి మత్తులో రాక్షస క్రీడ
## కామందున్ని జనసమూహంలో కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** అభం శుభం తెలియని చిన్నారి సహస్రను మానవ మృగం చిదేమేసింది, ముక్కు పచ్చలారని చిన్నారి పై లైంగిక దాడికి పాల్పడి అనంతరం హత్య చేసిన కామాంధున్ని జన సమూహంలో కఠినంగా శిక్షించాలని శనివారం రోజున గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మానవ మృగం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని శ్రీసీతారామ సేవ సమితి, ఫైట్ ఫర్ బెటర్ సొసైటి స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తెలిపారు.అనంతరం శ్రీ సీతారామ సేవ సమితి అధ్యక్షులు గొలివాడ చంద్ర కళ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్‌లు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా గంజాయి మత్తులో ఓ మానవ మృగం రెచ్చిపోయి కామ క్రీడలు తీర్చుకున్న ఘటన పెద్దపల్లి జిల్లా జరగడం దారునమని,రోజు రోజుకు ఆడపిల్లలన్న తల్లి తండ్రులు సమాజంలో ఇలాంటి ఆకృత్యాలు జరుగుతుంటే కంటి మీద కునుకు లేక భయభ్రాంతులకు గురైతున్నారని, పక్క దేశాలలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన శిక్షలు వేస్తూ పునరావృతం కాకుండా ఉండే చట్టాలు అమలు చేస్తుంటే మన దేశంలో అలాంటి చట్టాలు లేకుండా పోయేసరికి రోజు రోజుకు ఇలాంటి ఆకతాయిల అల్లర్లు రేపులు మానభంగాలు అత్యాచారాలు హత్యలు ఎక్కువైతున్నాయని, ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సహస్ర కుటుంబానికి రైస్ మిల్లు యాజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్ని



రకాలుగా ఆదుకోవాలని తండ్రికి ఉద్యోగం కేటాయించాలని, కామాందున్ని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత, మేడగోనీ స్వప్న, మందల రమాదేవి, జీ.సరిత, లక్ష్మి, పిట్టల చంద్రకళ, బోగే లత, మరియు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఉద్యక్షులు నరేంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఘటనపై తక్షణమే ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలి

## బాలిక కుటుంబానికి 50 లక్షల ఎక్స్రేషియాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఈనెల 15 న పెద్దపల్లి జిల్లాలో జరిగిన ఘటన పైన జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ ను కలిసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని పిఓడబ్ల్యు మహిళా సంఘం అధ్యక్షురాలు కోడిపుంజుల లక్ష్మి డిమాండ్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైస్ మిల్లు యాజమాన్యాంతో చర్చించడం జరిగిందని, రైస్ మిల్లులలో తక్కువ వేతనాలకు ఇతర రాష్ట్రాల్లో ఉండే కార్మికులను తీసుకొచ్చి ఎలాంటి నిబంధనలు పాటించకుండా పనిచేయుచుకుంటున్నారని, యాజమాన్యాలు అక్కడ ఏం జరిగినా పట్టించుకోని పాపాన పోలేదని, ప్రతి సంవత్సరం ఏదో ఒక ఘటన జరుగుతూనే ఉంది అయినా కఠినమైన చర్యలు తీసుకోవడం లేదని, గత సంవత్సరం ఇటిక బట్టీలలో బాలిక పైన ఇదే రకమైన దుశ్చర్య జరిగిందని, అయినా అధికారులు పోలీసు యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో నేరస్థులకు భయం లేకుండా పోతుందని అన్నారు.



ఇతర రాష్ట్రం నుండి కార్మికులను తీసుకువచ్చినప్పుడు వారికి సంబంధించిన వివరాలు సంబంధించిన అధికారుల వద్ద పోలీస్ సిబ్బంది వద్ద లేకపోవడం కూడా ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నాయని, యాజమాన్యాల పైన నిందితులపైన వెంటనే కేసు నమోదు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితుడిని బహిరంగ శిక్షించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని,సత్వర న్యాయం కోసం ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి బాధితురాలి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ రేషన్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో POW రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు మార్త రాధ, కోడిపుంజుల సప్న, సునీత సత్తెక్క తదితరులు పాల్గొన్నారు.

# చెరువుశిఖం భూముల కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** చెరువు శిఖం భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సొసైటీ సంఘం సెక్రటరీ కుక్కల చందు, ముదిరాజ్ కుల పెద్దలు శంకర్, అనుము సమ్మయ్య తో పాటు కుల సంఘం నాయకులు ఆధ్వర్యంలో శనివారం ముత్తారం తాసిల్దార్ సుమన్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘం నాయకులు మాట్లాడుతూ ముత్తారం మండల కేంద్రంలోని ఊరకుంట చెరువు శిఖం భూములను అదే గ్రామానికి చెందిన కొంతమంది జెసిబి సహాయంతో మట్టిని పూడ్చి చెరువు శిఖం భూమిని కబ్జా చేస్తూ శిఖం భూమి లేకుండా మట్టిని పూడ్చుతుండడంతో శిఖం భూములు ఆనవాళ్లు లేకుండాపోతున్నాయని వారు అన్నారు. చెరువు శిఖం భూమి సుమారుగా 36 ఎకరాల భూమి ఉండగా ఈభూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ కుల సంఘం నాయకులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కబ్జాదారులపై చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా తక్షణమే చర్యలు సబ్జాదారులపై తీసుకొని ప్రభుత్వ చెరువుశిఖం భూములను సర్వే చేయించి నీటి మునక ఎంత ఉందో అ చెరువు శిఖం భూమిని అక్రమంగా కబ్జా చేసి పోసిన మట్టిని తొలగించి న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కుక్కల చందు,పెయ్యాల శంకర్, అనుము సమ్మయ్య, దేవునూరి రాజయ్య, అనవేన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** శనివారం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా AISF రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ మాట్లాడుతూ పెద్దపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత పాఠశాలలు అనేక రకమైన సమస్యలతో నడుస్తున్నాయి ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలంటే కనీస మౌలిక సదుపాయాలు విద్యార్థులకు సరిపడా టీచర్లు గదులు మూత్రశాలలు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుటకు మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలి అలాగే అటెండర్, స్కావెంజర్ స్లీపర్ వంటి పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాంలేని పక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నం.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ కల్వల శ్రీకాంత్, స్టాలిన్ ,ఆర్నకొండ సాయిరామ్ ,అజాద్, మల్యాల అశ్విన్ ,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ సర్వేను సక్రమంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను సక్రమంగా నిర్వహించాలని ఎంపిఒ గౌరీ శంకర్ సూచించారు. మండలంలోని గ్రామంలో శనివారం చేపట్టిన సర్వేను ఎంపిఒ పర్యవేక్షించారు. పలు వివరాలను లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి వ్యక్తికి రోజుకు 100 లీటర్ల చొప్పున, ఒక ఇంటిలో ఎంత మంది ఉన్నా సుమారు 500ల లీటర్ల నీటిని పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. పది రోజుల పాటు సర్వే నిర్వహించి నీటి సరఫరాలో ఎదురవు తున్న లోటుపాట్లు గుర్తించి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. వాస్తవ వివరాలను సేకరించి యాప్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. చింతగూడ గ్రామంలో 524 మిషన్ భగీరథ నీటి కనెక్షన్లు ఉన్నాయని పంచాయతీ సిబ్బంది సహకారంతో సర్వే చేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్ తెలిపారు. ఇప్పటివరకు 50 శాతం పైగా సర్వే చేశామని గడువులోగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి విఒ ఎ. ఆదే తిరుపతి పాల్గొన్నారు.

# జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి :** ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకై జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎ. రవికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో టాస్క్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్ నగర్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంకులో రిలేషన్షిప్ మేనేజర్ పోస్టు ఖాళీలు 50, యెస్ బ్యాంక్‌లో రిలేషన్షిప్ట్, మేనేజర్ పోస్టు ఖాళీలు 50 వరకు ఉన్నాయని తెలిపారు. ఏదయినా డిగ్రీ, 28 సంవత్సరాల లోపు వయోపరిమితి గల అభ్యర్థులు హాజరు కావాలన్నారు. జీతం రూ.18,000 నుండి 20,000 వరకు ఉంటుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 19న ఉదయం 11 గంటలకు జరిగే జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్తో పాటు బయోడేటాతో హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు పోన్ నెం. 9908187894/ 9440514962 ని సంప్రదింవచ్చునని చెప్పారు.

# చదువుకోండి ఖర్చు మేం భరిస్తాం...



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** విధి ఆడిన వింత నాటకంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు లోకేశ్వరం ప్రభుత్వ కళాశాల బృందం అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని పుష్పూర్ గ్రామానిక చెందిన పంగెర శ్రావణి, నాగమణిలు చదువుకునే స్తోమత లేక ఇంటి వద్ద కూలి పని చేసుకుంటూ ఉంటున్నారు. విషయం తెలుసుకున్న లోకేశ్వరం జూనియర్ కళాశాల సిబ్బంది వారి ఇంటి వద్దకు వెళ్లి ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేవరకు ఖర్చులను భరిస్తామని భరోసా ఇచ్చారు. ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించారు. ఇక నుండి చదువును కొనసాగించేందుకు ఆసక్తి చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ భోజరాం, ఏన్ వెంకటేశ్వర్లు, కే వినోద్, బి విట్టల్, కే నవీన్, ఎం చిన్నయ్య, జి సాయినాథ్, ఎం ప్రమీలరాణి, జి శ్రీనివాస్, డి మహేందర్, పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలకు శుభవార్త : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : తెలంగాణ ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డ ఆర్ఎంపిలపై దాడులను నిలిపివేయాలని అలాగే ఆర్ఎంపీలకు గుర్తింపిస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా సిరిసిల్ల పట్టణ ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కుడికాల రవికుమార్  జిల్లా అధ్యక్షులు దాసి రాజమాల్లు మాసం భాస్కర్ పట్టణ ప్రధాన కార్యదర్శి అలవాల ఈశ్వర్ జిల్లా కార్యదర్శి మాందాడి రాజలింగం జిల్లా అధికార ప్రతినిధి భోగ వెంకటేశ్వర్లు, పట్టణ కోశాధికారి జడల అశోక్ ఉపాధ్యక్షులు తవుటు శ్రీకాంత్ సిరిసిల్ల పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాపక్షం/మంథని : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్‌రెడ్డికి నాయకులు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటి కార్యాలయ ఆవరణలో సీఐటీయూ నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు, కార్మికులకు కనీన వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పగించాలనే నిర్ణయాలను విరమించుకోవాలని, కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్ పేకార్మికులను పర్మినెంట్ చేయాలని, కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాతకార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలనే పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బూడిద గణేష్, సందీప్‌లతో పాటు మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/చందుర్తి : మండల కేంద్రంలోని నవరత్నాల దుర్గామాత ఆలయ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.  నూతన అధ్యక్షులుగా లింగాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉలిసే ఆంజనేయులు, కోశాధికారిగా మోతె బాబులను  ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.  ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పులి సత్యం మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా నవరత్నాల దుర్గామాత పేరుగాంచిందని అన్నారు. ఈ రహదారి గుండా ప్రయాణించే భక్తులు ప్రతినిత్యం అమ్మవారిని స్మరిస్తూ  పూజిస్తారని తెలిపారు. రానున్న కొద్ది రోజుల్లో గ్రామస్తులు బోనాలతో అమ్మవారిని దర్శించుకుని పూజిస్తారని తెలిపారు. నవరత్నాల దుర్గామాత ఆలయంతో పాటు మండల కేంద్రంలోని మిగతా ఆలయాలన్నింటిని రాజకీయాల గతీతంగా అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## సాయం చేసిన వారిని మర్చిపోలే...

ప్రజాపక్షం/సారంగాపూర్ : క్రీడా రంగాలలో రాణించాలన్ని ముందుకు వెళ్లాలన్న ఈ రోజులలో ఆర్థిక పరిస్థితులు బలంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలుగుతున్నారని అపులోపను పక్కన పెటేవిధంగా ఆర్థిక సేవలు చేసిన వారిని మర్చిపోలేక తెచ్చిన బంగారు పథకాన్ని చూపి,మరోసారి సత్కారం చేయించుకుంది.ఆర్థికపరిస్థితులకారణంగా   చివరిక్షణాల్లో ఆటలకు దూరమైన సందర్భాలు కోకొల్లలు అచ్చం అలాంటి పరిస్థితి నిర్మల్ పట్టణానికి చెందిన క్రీడాకారిణి దొంతుల వర్షకు ఎదురైంది.మలేషియాలో గత నెలలో వర్షకు ఎదురైంది.మలేషియాలో గత నెలలో వర్షను సన్మానింస్తున్న జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్ రెడ్డి జరిగిన అంతర్జాతీయ శిలంబం(కర్రసాము) పోటీల్లో పాల్గొనే అవకాశం.ఆమెకు దక్కింది.కానీ అక్కడికి వెళ్లేందుకు అయ్యే ఖర్చులు భరించే స్థోమత లేకపోయింది.ఈ విషయం తెలుసుకున్న జడ్పీటీసీ సభ్యుల ఫోరం జిల్లా అధ్యక్షుడు,సారంగాపూర్ .జడ్పీటీసీ సభ్యుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ఆర్థిక సాయాన్ని అందించారు.రూ.55 వేలతో మలేషియాకు వెళ్లిన వర్ష అంతర్జాతీయ శిలంబం పోటోల్లో బంగారు పతకం సాధించింది.పట్టణంలోని శాస్త్రీనగర్ కాలనీకి చెందిన దొంతుల సంధ్యప్రవీణ్ దంపతుల కుమార్తె వర్ష మంచిర్యాలలోనే ఉంటూ చదువుకుంటున్న విద్యార్థిని అక్కడే కనపర్తి రమేష్ వద్ద ఆరేళ్లుగా కర్రసాములో శిక్షణ తీసుకుంటోంది ప్రస్తుతం ట్రీపుల్ ఈలో డిప్లొమా చేస్తోంది.కర్రసాములో చక్కటి ప్రతిభ చూపుతున్న వర్ష గతేడాది రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించింది.ఆపోటీల్లో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఆమెకు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకశాం వచ్చింది.గత నెల 25 నుంచి 28 వరకు మలేషియాలో జరిగిన ఛాంపియన్ షిప్ సాధించిన సమయంలో వర్ష శిలంబం ఓపెన్ ఛాంపియన్షిప్లో పాల్గొని సత్తాచాటింది.అండర్ 18 విభాగంలో రెండు ఈవెంట్లలో పోటీపడింది.నడికాంబో విభాగంలో స్వర్ణం,స్వాడ్లో కాంస్య పతకాలు సాధించింది.సత్కారం జడ్పీటీసీ సభ్యుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన వర్ష ఆయను నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయన శాలువాతో సత్కరించారు. భవిష్కత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ, నిఖిల్, వర్ష కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ దశదిశ మార్చే అభివృద్ధి ప్రదాత మంత్రి దుద్దిళ్ల



ప్రజాపక్షం/రామగిరి : తెలంగాణ రాష్ట్ర దశదిశ మార్చి అభివృద్ధి ప్రదాత ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ కమాన్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. శనివారం  ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన క్షణం నుండి  రాష్ట్ర అభివృద్ధి కోసం నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని అమెరికా పర్యటనలో 40 వేల కోట్ల రూపాయలు పెట్టుబడిని తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దశదిశ మార్చే విధంగా అభివృద్ధి పథంలో నిలిపి అమెరికాలో పర్యటనలో 700 కోట్ల తో మంథని నియోజకవర్గం మానేరు నది ఒడ్డున కోక కోల కంపెనీతో ఒప్పందం చేసుకొని నిరుద్యోగ సమస్యను రూపుమాపే విధంగా ఇట్టి ప్రాంత అభివృద్ధికి నిబద్ధ తో పనిచేస్తూ చదువుల తల్లి సరస్వతి మాతను ప్రతిబింబించే విధంగా ఒకవైపు పరిశ్రమల స్థాపనకు మరోవైపు అభివృద్ధి లక్ష్యంతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముందుకెళ్తున్నారని ఆయన అన్నారు.

## సెక్యూరిటీ టెండర్ నిబంధనలను పట్టించుకోని కాంట్రాక్టర్స



ప్రజాపక్షం/రామగిరి : రామగుండం ఆర్జీ3 లో ప్రైవేటు సెక్యూరిటీ టెండర్ నిబంధనాలను పట్టించుకోని కాంట్రాక్టర్స్ పై సింగరేణి యాజమాన్యం చోద్యం చూస్తున్నారని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ఎన్ పి సి అధికారులు సింగరేణి వ్యాప్తంగా ప్రైవేటు సెక్యూరిటీ టెండర్స్ లో సూపర్వైజర్ అనే నాంస్ ప్రకారం గార్డు లాగా యూనిఫామ్ ధరించి డ్యూటీ కి వచ్చి వారికి కేటాయించబడిన సెంటర్లో విధుల్లో ఉంటారు. కానీ దీనికి భిన్నంగా ఆర్జీ3లో సివిల్ లో హాజరై మస్టర్ వేసుకొని వెళ్తారు ఇట్టి విషయం పలుదపాలు సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా ఇవ్వడం జరిగిందని కాంట్రాక్టర్స్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినా యాజమాన్యం కాంట్రాక్టర్ ఒక లెటర్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు కానీ ఈ సూపర్వైజర్స్ డూటీకి రాకుండా వీక్లీ చార్ట్ తయారు చేయడం డ్యూటీలు వేయడం లాంటి చేస్తూనే వీరిని కి అనుకూలంగా ఉన్నవారికి ఒక పద్ధతి వీరు వ్యతిరేకించే వారికి ఒక పద్ధతిని కొనసాగిస్తున్నారు ఒక కార్మికుడు డ్యూటీకి రాకపోతే ఎలాంటి చర్యలు శాఖా పరంగా ఉంటాయో వీరిపై ఎందుకు యాజమాన్యం కానీ కాంట్రాక్టర్స్ కానీ తీసుకోవడం లేదు కాబట్టి ఇట్టి విషయాలపై నేడు ఆర్జీ 3 జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఇది పరిష్కరించగాపోతే సంబంధిత పై అధికారుల దృష్టికి ఇందులో జరుగుతున్న జాప్యానికి కారణాలేంటో విశ్లేషణ కోసం విజిలెన్స్ జిఎం దృష్టికి రాతపూర్వకంగా జరుగుతున్న జరిగిన అంశాలను తీసుకెళ్లాలని చూడడం జరుగుతుందని కాబట్టి ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సంబంధిత కాంట్రాక్టర్ వీటిపై తగు విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## సింగరేణిలో లాంగ్ స్టాండింగ్ అధికారులను వెంటనే బదిలీ చేయాలి



ప్రజాపక్షం/రామగిరి : సింగరేణి కంపెనీలో సీఎన్ఎండి మారిన కానీ లాంగ్ సాండింగ్ అధికారులు బదిలీ కాకపోవడం శోచనీయమని వెంటనే లాంగ్ స్టాండింగ్ అధికారులను వెంటనే బదిలీ చేయాలని బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు. శనివారం రామగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో  మాట్లాడుతూ సింగరేణి కంపెనీలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ డివిజనల్ పనిచేస్తున్న అధికారులు కంపెనీలో తిష్ట వేసి కూర్చున్నారని లోకల్ పాయింట్ అధికారులు కూడా మార్చకపోవడం బాధాకర మని సింగరేణి కంపెనీలో మూడు లేదా ఐదు సంవత్సరాల తర్వాత తప్పనిసరిగా బదిలీ చేయాలని నిబంధన ఉన్నా కూడా బదిలీ కాకుండా ఆ యొక్క డివిజన్లో వారికి ఉన్న అధికార పార్టీ గుర్తింపు సంఘాలతో పై అధికారుల పైన ఒత్తిడి తెచ్చి ఆ యొక్క డివిజన్లో ఉంటున్నారని కొందరు అధికారులు సింగరేణి కంపెనీ ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యం అని చెప్పే యజమాన్యం కొందరు అధికారులకు ఒక న్యాయం మరికొందరికి ఒక న్యాయమ ప్రజాప్రతినిధులకు గుర్తింపు సంఘ నాయకులు ఉన్నవాళ్లకు మంచి పోస్టింగులు ఇస్తున్నారని మాలాంటి ఉద్యోగులకు మంచి పోస్టులు ఇవ్వకపోవడం బాధాకరం సింగరేణి కంపెనీ అభివృద్ధి పని చేసే వాళ్లకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని  అన్నారు. లాంగ్ స్టాండింగ్ అధికారుల బదిలీలు వెంటనే చేయాలని లేని పక్షంలో బిజెపి పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి సెంటనరి కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి....

### మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్‌రెడ్డి

ప్రజాపక్షం/మంథని : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత మనదేనని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్‌రెడ్డి సూచించారు. శనివారం మంథని మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా అపరిశుభ్రత నెలకొనకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపల్ సిబ్బంది, అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా డెంగ్యూ, మలేరియాలాంటి వ్యాదులు ప్రబలే అవకాశం ఉందని, వ్యాధులు ప్రభలకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి 19ఏండ్లలోపు పిల్లలకు టాబ్లెట్స్ అందించాలని ఆమె సూచించారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున స్వామి, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మోప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణాకు పెట్టుబడులు రావడం శుభసూచికమే..

### కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌జీ

ప్రజాపక్షం/మంథని : తెలంగాణ రాష్ట్రానికి పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులు రావడం శుభ సూచికమని కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్‌జీ అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రోత్సాహంతో తెలంగాణాకు విదేశాల నుంచి పెట్టుబడులు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో రూ.700కోట్లతో కొకోకోలా కంపెనీ పెట్టుబడి పెట్టేందుకు సిద్దంగా ఉందని, ఇలాంటి కంపెనీల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతంలోని నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించి మంథని ప్రాంతంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనే మంత్రి శ్రీధర్‌బాబు లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్దితో పాటు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న మంత్రి శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత ప్రజల సహకారం ఉండాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ మెమోరియల్ పార్క్‌ను సందర్శించిన జెడ్పీ చైర్మన్....

ప్రజాపక్షం/మంథని : ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో మాజీ ముఖ్యమంత్రి మాయావతి నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక్ పరివర్తన్  ప్రతిక్ స్థల్‌ను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సందర్శించారు. మహనీయుల  పుణ్య స్థలాలు, జన్మస్థలాల సందర్శన చేపట్టిన ఆయన శనివారం అంబేద్కర్ మెమోరియల్ పార్క్‌ను సందర్శించి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. మహనీయుల చరిత్రను తెలుసుకుని ప్రజలకు వివరించి చైతన్యపర్చడమే లక్ష్యంగా ఈ సందర్శన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.